## తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది 5లో



17వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

సూర్య

ఎన్టీఆర్ - కృష్ణా

ఆదివారం 10 డిసెంబర్ 2023 పేజీలు 8

# ప్రజలే అంబాసిడర్లు





- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ విధానాలు, పథకాల ఫలాలు అందాలి
- అందుకే ఊరూరుకీ మోదీ గ్యారెంటీ వ్యాన్ వెళుతోంది
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**విజయవాడ రూరల్, డిసెంబర్ 9, మేజర్ న్యూస్** : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే అంబాసిడర్లని.. అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని భారత ప్రధానమంత్రి ప్రారంభించారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం, రాయనపాడులో జిల్లా అధికారయంత్రాంగం ఆధ్వ ర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్ర మాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, 2

## ప్రజలకు ఏం కావాలో..
# అది చేయడమే..




- తుఫాను సమయంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- నష్టపోయిన రైతాంగం పట్ల పూర్తి నిర్లక్ష్యం
- జగన్‌కి ప్రభుత్వంలో కొనసాగే అర్హత లేదు : ఎంపీ కేశినేని నాని

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని అది చేయడమే ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యతని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. తన కార్యాలయం కేశినేని భవన్ వద్ద శనివారం మైలవరం నియోజకవర్గంలోని 12 గ్రామాలకు మంచినీటి ట్యాంకర్లను ఎంపీ కేశినేని నాని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ తుఫాను సందర్భంగా ముందస్తు రక్షణ చర్యలు **మిగతా 6లో...**

## చంద్రబాబు సలహాలు తీసుకుని రైతులకు వెంటనే
# న్యాయం చెయ్యాలి



● వివరాలు 8లో

# 15 నుండి ఆడుదాం ఆంధ్ర

- టోర్నమెంటును పటిష్టంగా నిర్వహించేందు ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును పటిష్టంగా నిర్వహించేందు కోసం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు 6

# ప్రజలే అంబాసిడర్లు



(మొదటిపేజీ తరువాయి)

పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. అనంతరం నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా అందించిన సందేశాన్ని ప్రజలు తిలకించారు. పదేళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను తెలిపే వీడియోను ప్రదర్శించారు. మేరీ కహానీ మేరీ జుబానీలో భాగంగా వివిధ పథకాల లబ్ధిదారులు పథకాల ప్రయోజనంపై తమ మనోగతాన్ని ఆవిష్కరించారు. సమాజానికి భిన్న మార్గాల్లో సేవలందించిన వారిని సత్కరించారు. ఏఎన్ఎం దుర్గాబాయి, ఆశా వీరాంజనేయమ్మ, శానిటేషన్ వర్కర్ పరమేశ్వరి, అంగన్వాడీ వర్కర్ హిమబిందు, సేంద్రియ వ్యవసాయంతో స్ఫూర్తినందిస్తున్న పువ్వాడ రమేష్, గ్రామ వాలంటీర్ స్వాతి శ్యామల, టీబీరోగులకు పౌష్టికాహారం అందిస్తూ దాతృత్వంచాటుకుంటున్న సురేష్‌లను సత్కరించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047 లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో



ప్రధానమంత్రి విశేష కృషిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా నవంబర్ 15 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. ప్రతి పేదవాని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ.. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామగ్రామానికీ వెళుతోందన్నారు. అర్హులెవరైనా ఉంటే వారిని వెంటనే నమోదు చేయించుకొని, పథకం అందేలా చేస్తున్నట్లు వివరించారు. ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్ తదితర 17 పథకాలకు సంబంధించి ఊరూరా అవగాహన కల్పించి.. పరిపూర్ణంగా పథకాల ఫలాలు అందేలా చూస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో రెండు లక్షల 55 వేల గ్రామాలకు ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు చేరువవుతాయన్నారు. జీరో బ్యాలెన్స్‌తో పేదలకు జన్ ధన్ ఖాతాలు తెరిపించి.. వాటిని ఆధార్‌తో అనుసంధానిస్తే ఆ చర్యలు కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఎంత మంచి ఫలితాలు ఇచ్చాయో మనం చూశామని.. ఒక్క బటన్ నొక్కితే లబ్ధిదారులందరి ఖాతాల్లోనూ సాయం మొత్తం జమయిందని వివరించారు. ఇలా ప్రధానమంత్రి ఏ ఒక్క పథకం ప్రారంభించినా అవన్నీ మంచి ఫలాలు ఇచ్చేవేనని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో అందరం మనవంతు కృషిచేసి.. మన పిల్లలకు అభివృద్ధి చెందిన భారత్‌ను అందిద్దామన్నారు. అందరి భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో తలపెట్టిన సంకల్ప సిద్ధికి కృషిచేద్దామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గాల్లో మహిళలకు పెద్దపీట

### హోంమంత్రి తానేటి వనిత

రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మన దేశానికి ప్రపంచ దేశాలలో ప్రత్యేక స్థానం లభించిందన్నారు. కేంద్రమంత్రివర్గంలో కీలక మంత్రిత్వ శాఖ అయిన ఆర్థిక శాఖకు మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారని గుర్తుచేస్తూ ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలకు



అవకాశం ఇవ్వటం ద్వారా మహిళా సాధికారత సాధనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలు ముందుంటున్నారని అన్నారు. కీలకమైన హోంశాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి తనకు అప్పగించారన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఎన్టీఆర్ జిల్లా రూరల్ రాయనపాడులో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేంద్రం, రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించుకుని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి తానేటి వనిత సూచించారు.

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ విజయవాడ రూరల్ రాయనపాడులో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రను కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమాన్ని రూరల్, అర్బన్ ల్లో ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ కు సంకల్పం చేసుకోవడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే జిల్లాలోని 60 గ్రామ పంచాయతీల్లో, రెండు అర్బన్ సెంటర్ ల్లో కార్యక్రమాలు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హత ఉన్న వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని.. ఇంకనూ లబ్ధి చేకూరని వారికి ఈ యాత్ర ద్వారా ప్రజలకు పథకాల గురించి వివరిస్తారన్నారు. నారీ శక్తి, యువశక్తి, తో



పాటు పేదలను పైకి తేవాలని ప్రధానమంత్రి వీటిని అమలు చేస్తున్నారన్నారు. ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధి తో 2047లోపు అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా అర్హులైన ప్రతి నిరుపేదకు పథకాలు అందుతాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్థిక వృద్ధిరేటులో మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థను తొమ్మిదో స్థానం నుంచి నాలుగో స్థానంకు తీసుకు వచ్చారని, ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక మహా శక్తిగా మారిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిభ ఉన్న వారిని గుర్తించి కేంద్ర మంత్రులుగా అవకాశం ఇచ్చార న్నారు. ఇటీవల మిచౌంగ్ తుఫాన్ వల్ల ఇక్కడ రైతులు చాలా నష్టపోయారని కేంద్ర ప్రభుత్వం ఉదారంగా సాయం అందించాలని కోరుతున్నానని అన్నారు. నిర్మలా సీతారామన్ కు తమ కుటుంబానికి అనుబంధం ఉందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా పనిచేసి ప్రజలకు పథకాల లబ్ధి చేకూర్చాలని శాసనసభ్యులు



అన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల మనోభావాలు వారి మాటల్లోనే......

పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న పువ్వాడ రమేష్ మాట్లాడుతూ తనకు రెండు ఎకరాల పొలంలో సాగు చేసుకుంటున్నానని ప్రతి సంవత్సరం పీఎం కిసాన్ కింద మూడు వాయిదాలలో ఏడాదికి ఆరువేల రూపాయలు, సబ్సిడీపై విత్తనాలు ఎరువుల లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన లో లబ్ధి పొందుతున్న గుళ్ళ నిర్మల మాట్లాడుతూ తన సొంత ఇంటి కల నిజం అయిందని, 1,50,000 లబ్ధి పొందానని,తాను తన కుటుంబ సభ్యులు ఉపాధి హామీ పథకంలో లబ్ధి పొందుతున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ లో లబ్ధి పొందుతున్న వేముల ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన రెండు కాళ్లకు ఆపరేషన్ చేయించుకున్నానని అన్నారు. ఉజ్వల యోజనలో తనకు గ్యాస్ సిలిండర్,స్టవ్ పొందానని అంజలి, పోషణ అభియాన్ ద్వారా లబ్ధి పొందుతున్నట్లు ధారావత్ ఉత్తేజ్ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు వివిధ బ్యాంకుల ద్వారా నాలుగు కోట్ల 80 లక్షలు, రెండు కోట్ల రూపాయలు, కోటి 30 లక్షల చెక్కులను కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో



జెడ్‌పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మాజీ కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ ప్రెసిడెంట్ డి.పురంధేశ్వరి, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు, స్పెషల్ సెక్రటరీ (హౌసింగ్) మొహమ్మద్ దివాన్, జిల్లా ప్రభారీ అధికారి మోనాలిసా దాష్, ఎంపీపీ చెన్ను లక్ష్మీ ప్రసన్న, జెడ్‌పీటీసీ సువర్ణరాజు, రాయనపాడు గ్రామ సర్పంచ్ కాటమనేని కళ్యాణి, జాయింట్ కలెక్టర్ డా. సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, అడిషనల్ డైరెక్టర్ (గ్రామ, వార్డు సచివాలయాలు) వి.భావన, జెడ్పీ సీఈవో జ్యోతిబసు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం బోస్ బొమ్మ సెంటర్ లో యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో ఘనంగా జరిగినవి. ఈ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసపాటి గిరి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, పట్టణ కాం గ్రెస్ అధ్యక్షులు అన్నవరపు దుర్గా రావు, డి.సి.సి ప్రధాన కార్యదర్శి మసనం సుధాకర్, పార్టీ నాయకులు బండి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ, ఈ రోజు సోనియా జన్మదిన వేడుకలు పిట్టల.నాగేశ్వరరావు ఆద్వర్యం లో ఘనంగా జరిగినవి అని, ఇరవై సం.ల పైగా ఏఐసీసీ అధ్యక్షులు పనిచేసి ఎన్నో ఘన విజయాలు సాధించి,ఏ పదవీ కోరుకోకుండా పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సోనియా గాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.త్యాగాల కు మారుపేరు సోనియా కుటుంబం అని అన్నారు. అత్త ఇందిరా ను, భర్త రాజీవ్ ను విద్రోహులు చేతిలో హత్య కావింపబడిన ఏ మాత్రం భయపడకుండా,ఆ బాధ లో కూడా పార్టీ ని తమ భుజస్కంధాల పైన వేసుకొని పార్టీ ని ముందుకు నడిపిన వీరవనిత అని అన్నారు. రెండు సార్లు ప్రధానిగా అవకాశం వచ్చినా కూడా వారు కానీ, వారు కుటుంబం నుండి ఉండకుండా మన్మోహన్ కి అవకాశం ఇచ్చిన త్యాగమూర్తి అని అన్నారు. ఇప్పుడు కూడా యావత్ వారి కుటుంబం మొత్తం పార్టీ కోసం పనిచేయటం అభినందనీయం అని అన్నారు.జరిగిన ఎన్నికల లో కుమారుడు రాహుల్ గాంధీ ని,కుమార్తె ప్రియాంకా గాంధీ ని దేశమంతా ప్రచారం చేయిస్తూ పార్టీ అబివృద్ధి కోసం సాయ శక్తుల కృషి చేస్తున్నారని అన్నారు. కర్ణాటక, తెలంగాణ లలో పార్టీ ని అధికారంలోకి వచ్చిందిఅంటే సోనియా కృషియే అని బొర్రా కిరణ్ అన్నారు. ప్రపంచం లో అతి శక్తివంతమైన మహిళ లో సోనియా గాంధీ వున్నారంటే అతిశయోక్తి కాదని ఈ సందర్భం గా అన్నారు.అలాంటి నాయకురాలు మనకు ఉంటం పార్టీకి మాకు అదృష్టం అని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకోని అందరూ పార్టీ కోసం పనిచేయాలని పిలిపు నిచ్చారు.ఈ సమావేశంలో జి కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్నపోతుల శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పంచాయతీ మెంబర్లు చెరుకు ఆనందరావు,పోతురాజు థామస్ పాల్, మంగళంపాటి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన రోజున నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అధికారంలోకి రాగానే ఆంధ్రప్ర దేశ్ కి ప్రత్యేక హోదా కేటాయించి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాను అని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అని అన్నారు.ఈరోజు 77వ జన్మదినాన్ని జరుపుకుంటున్న సోనియా గాంధీ కి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మంచి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేటి సతీష్, గింజుపల్లి అనీల్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్ల శ్యామ్,చందర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కురగంటి ధర్మారావు, జిల్లా కార్యదర్శి పెసరవెల్లి శ్యాంబాబు యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ ఆరిఫ్,షేక్ మస్తాన్, ఐలపోగు భాస్కరరావు, కనక పూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ లో బియ్యం కూరగాయలు అందజేత



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం పరాసుపేటలో నిర్వహిస్తున్న బాలికల ఉచిత హాస్టల్ లో శనివారం జాతీయ మానవ హక్కుల సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కుక్కల వీర వెంకట సత్యనారా యణ నేతృత్వంలో హాస్టల్ నిర్వహణకు ఉపయోగపడే విధముగా బియ్యం, కూరగాయలు ఉచితంగా అందజేశారు. మానవ హక్కుల దినోత్సవం సంద ర్భంగా జరిగిన ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా దిట్టకవి వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథిగా బచ్చుల బోస్ హాజరయ్యారు.

జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు షేక్ మౌలాలి, కాగిత శంకర సాంబశివరావు, మెతుకుమిల్లి దేవకీ, తిలకచూరి రాజ్యలక్ష్మీ, కుంభా ఆదిలక్ష్మి, కొండేటి సుబ్రమణ్యం విచ్చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పి.సాయి కృష్ణ ప్రసాద్, వి.రంగారావు, చంద్రశేఖర్, తలశిల దామోదర్, వసంతరావు, అశోక్ ముదిగొండ శాస్త్రి పాల్గొన్నారు.



## కోర్టు బిల్డింగ్ పనులకు ఎంపీ కేశినేనికి వినతి

**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని నూతన కోర్టు బిల్డింగ్ పనులు నిమిత్తం కేశినేని శ్రీనివాస్ నానిని మర్యాదపూర్వకంగా నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిశారు. కాంపౌండ్ వాల్, డ్రైనేజీ పనుల కొరకు ఎంపీ నిధులు మంజూరు చేయాలని, విజయవాడ పార్లమెంటు సభ్యు లు కేశినేని శ్రీనివాస్ నానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం కోర్టు పనుల గురించి వివరించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బం డి మల్లికార్జున రావు, సెక్రెటరీ పి ప్రకాష్, ఏ జి పి మట్టా ప్రసాద్, మాజీ ఏజీపీ, బొందలపాటి రామకృష్ణ, మన్నెం నారాయణ రావు, ఎక్కిరాల హనుమంతరావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి

### ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ నేతృత్వంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

ట్రాఫిక్ నిబంధనలపై ద్విచక్ర,

ఆటోవాలాలకు అవగాహన కల్పించిన పోలీసులు



గుడివాడ, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ నేతృత్వంలో గుడివాడలో శనివారం ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేసి, అవగాహన కల్పించారు. అన్ని పత్రములతో పాటు, డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేశారు. మద్యం సేవించి, సెల్ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని సూచించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరించారు. రానున్న పండుగ రోజులను దృష్టిలో ఉంచుకొని, ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నెమ్మదిగా వాహనాలు నడపాలన్నారు. మితిమీరిన వేగం ప్రమాదకరమని, నిబంధనలు పాటించే ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకోవాలని ద్విచక్ర, ఆటోవాలాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలుకొండ నుండి తమరిశ వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్డును స్వచ్ఛందంగా సదును చేస్తున్నా రైస్ మిల్లర్ల యజమానులు

**నందివాడ, మేజర్ న్యూస్:** పోలుకొండ నుండి తమిరిశ వెళ్ళే ఆర్.అండ్.బి రహదారులను పోలుకొండకు చెందిన గోవర్ధన ట్రేడర్స్, విజయ ట్రేడర్స్, విజయలక్ష్మి మోడరన్ రైస్ మిల్లర్ల యజమానుల సౌజన్యంతో బొర్రా కృష్ణమోహన్రావు ఆధ్వర్యంలో జెసిబి సాయంతో స్వచ్ఛందంగా సదును చేస్తు న్నారు. రెండు మండలాలను కలిపే ఈ ఆర్.అండ్.బి రహదారులో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తున్నారు.చీకటి పడినా,వర్షం పడినా ఎక్కడో గొ య్యో ఎక్కడో నుయ్యో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటుంది. ఎప్పుడు ఎవరికి ప్రమాదం జరుగుతుందొనని ప్రయాణికులు వాహన చోద కులు బయపడుతున్నారు. ప్రయాణికులు వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను చూడలేక గతంలో ఈ ఆర్.అండ్.బి రోడ్డును చేపల చెరువుల యజమానులు సహాయంతో పిన్నమనేని బాబ్జి ఆధ్వర్యంలో సదును చేశారు. ఎప్పుడు చూసినా ఈ ఆర్ అండ్ బి రోడ్డును వాళ్లు వీళ్లు బాగు చేయటమే కానీ గడిచిన నాలుగేళ్లలో ఒక్కసారైనా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రయాణికులు వాహన చోదకులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ఆర్.అండ్.బి రహదారును వేయాలని,లేనిపక్షంలో కనీసం రిపేర్ వర్క్ చేసి ప్రయాణికులు వాహన చోదకులు పడుతున్న ఇబ్బందుల నుండి విముక్తి కలగజేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## 13వ ఆర్యవైశ్యుల వన సమారాధన



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** మండలం లోని మునీటి తీరాన గల సి ఎస్ ఆర్, భద్రయ్య మామిడి తోటలో శనివారం ఆర్యవైశ్య బాల భక్త సమాజం ఆధ్వర్యంలో 103 వ ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన ను ఘనంగా నిర్వహించారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఎన్నో ఏళ్లుగా నందిగామలో జరిగే ఆర్యవైశ్య వన సమారాధనకు ఆర్యవైశ్యులు కుటుం బాలతో పెద్ద సంఖ్యలో తరలిరావడం ఆనవాయితీ,ఈ వన సమారాధనలో బాల భక్త సమాజం సభ్యుల పర్యవేక్షణలో క్రమశిక్షణతో సాంప్రదాయ పద్ధతి లో సాముహిక రమా సహిత సత్యనారాయణ వ్రతాలు, పలు ఆధ్యాత్మిక ధా ర్మిక కార్యక్రమాల అనంతరం హరినామ స్మరణ నడుమ సమాజ సభ్యులు అన్నపూర్ణ సేవ అనంతరం సుమారు 6000 మందికి ఈ వన సమారాధన పాల్గొని వారి ఆనందాన్ని ఆత్మీయులతో గడుపుతూ ఆనందాన్ని వ్యక్తపరి చారు. ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనకు సహాయ సహకారాలు అందిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులకు ఆర్యవైశ్య బాల భక్త సమాజం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## బాబాయ్ హోటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ అరుణ్



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని విజయ టాకీస్ సమీపంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ రసూల్ - కృష్ణ కలిసి నూతనంగా ఏర్పాటుచేసిన బాబాయ్ బిర్యాని హోటల్ లో ప్రారం భించి, వారికి శుభాకాంక్షలు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయపూడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆరోగ్య పరిస్థితులపై ఆ పార్టీ నేతలు ఆరా తీసారు. ఇటీవల రాయపూడి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది 90 రోజుల అనంతరం ఇంటికి రావ డంతో శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆ పార్టీ నాయకులు చందు లు రాయపూడి నివాసానికి వెళ్ళి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాయపూడి వేణుగోపాలరావు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## కంప్యూటర్ కోర్సు విద్యార్థులకు బహుకరణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కంప్యూటర్ కోర్సు విద్యార్థులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు పుస్తకాలు బహుకరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులకు శనివారం తోట శ్యామ్ కిషోర్ నాయుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఎంతో విలువ కలిగిన పుస్తకాలను ప్రిన్సిపాల్ డా॥ డి ఉమారాణికి అందచేశారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ తోట శ్యామ్ కిషోర్ నాయుడు సేవ కార్యక్రమాలతో పాటు కంప్యూటర్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలను అందచేయడంతో శ్యామ్ కిషోర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కంప్యూటర్ విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ జిల్లా బ్రాంచ్ చైర్మన్‌కు ఘన సన్మానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా బ్రాంచ్ చైర్మన్ తోట శ్రీరంగ సత్య బాలాజీని ఘనంగా సన్మానించారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన బాధితులకు రిలీఫ్ సామాగ్రి పంపిణీకి వెలుతున్న తరుణంలో శనివారం అవనిగడ్డ మండల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ శాఖ చైర్మన్ వంగర శేషగిరి రావు, జిల్లా చైర్మన్‌ని దుసాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా కోశాధికారి కొండపల్లి రామబాలాజీ, కార్యదర్శి బవిరి శంకరనాథ్, జీవితకాల సభ్యులు కోడూరు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నాగాయలంక మండలంలోని ఎదురుమొండి దీవులలో నష్టపోయిన తుఫాన్ భాదితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రిలీఫ్ సామాగ్రిని పంచడం అభినందనీయం అని సత్యబాలాజీని సన్మానించారు.

## రేవంత్ రెడ్డి కోసం తెలుగు తమ్ముళ్ళ పూజలు



**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:** ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ఐన సందర్భంగా శనివారం పల్లగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు పవన్ కుమార్,ఉన్నం సాయి చందు, చావ గణేష్,ముక్కపాటి అన్వేష్ తేజ,షేక్ రసూల్ పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకులు బోండా సిద్ధార్థ పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు తనయుడు, యువ నాయకులు బోండా సిద్ధార్థ పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వ నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ ఈరోజు తన తనయుడు బోండా సిద్ధార్థ పుట్టినరోజు వేడుకలు సెంట్రల్ నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ అభిమానులు కార్యకర్తలు తమను ఎంతో అభిమానిస్తున్నారని,వారికి ఎప్పటికీ రుణపడి తమ కుటుంబం ఉంటుందని తెలిపారు. బోండా సిద్ధార్థ కు తెలుగుదేశం పార్టీ అభిమానుల దీవెనలు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నారు. ఈరోజు తెలుగు యువత సెంట్రల్ నియోజకవర్గంలో చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తమ కుటుంబం ఎప్పుడు ప్రజాసేవలో ఉంటామని, యువత ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు ఏమేమి నష్టపోతున్నారని,ప్రతి ఒక్కరికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు తమ కుమారుడు అమెరికాలో ఉన్నా కూడా తెలుగు యువత ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు, పలు సేవా కార్యక్రమాలు చాలా బాగా జరిగినాయని, బోండా సిద్ధార్థ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఎరుబోతు రమణారావు,ఘంటా కృష్ణమోహన్, బాబి, గొట్టుముక్కల వెంకీ, గాజుల రవి,రాజు, రాబిల్లి రాజు, సోమినాయుడుసింగం వెంకన్న,పైడి శ్రీను,ఆమర్నాథ్ గౌడ్, తిరుపతి గౌడ్, గాజుల రవి,రాబిల్లి రాజు,గౌసియ, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లేని తెల్ల రేషన్ కార్డుదారులకు ఉజ్వల గ్యాస్




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విజయకృష్ణ గ్యాస్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా గ్యాస్ లేని తెల్లరేషన్ కుటుంబాల వారికి ఉజ్వల గ్యాస్‌కు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకట గిరి చెప్పారు. శనివారం విజయకృష్ణ గ్యాస్ అధినేత మత్తి శ్రీనివాసరావుతో వెంకట గిరి కలిసి ఉజ్వల గ్యాస్ అర్హత ఉన్న వారికి గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్న తరుణంలో ఇప్పటికే 249 అర్జీలు వచ్చాయని వీరిలో అర్హత ఉన్నవారికి ఇస్తున్నామని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మత్తి శ్రీనివాసరావు చెప్పినట్లు గిరి అన్నారు. ఈ ఒక్క రోజునే 50 మందికి గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేయడం జరిగిందని 2023-24 ఆర్థిక సంవత్సరం నుండి రాబోయే 3 సంవత్సరాల్లో 75 లక్షల వంట గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు. తద్వారా 10.35 కోట్లకు పి.ఎం.యు.వై లబ్ధిదారులకు చెందుతుందన్నారు. గ్యాస్ లేని తెల్లరేషన్ కుటుంబాల వారు ఉజ్వల గ్యాస్ అర్హతకు అర్జీలు వెంటనే సమర్పించుకోవాలన్నారు.

# శివనామ స్మరణతో మారుమోగిన శివాలయం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజరాజేశ్వరి సమేత రాజశేఖర స్వామి దేవస్థానం శివనామ స్మరణతో మారుమ్రోగింది. అవనిగడ్డలో వేంచేసి పురాతన దేవాలయంగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజశేఖరస్వామి దేవస్థానం(శివాలయం) కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శనివారం కార్తీక బహుళ ద్వాదశి సందర్భంగా స్వామి వారికి వేకువజామునే ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఘంటశాల పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో మరో 12 మంది ఋత్వికులతో రుద్రహోమం, మృత్యుంజయ హోమం, లక్ష్మీగణపతి హోమం,నవగ్రహ హోమం వంటి మొదలగు కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించగా భక్తులు కనివిని ఎరుగని రీతిలో భారీగా ఆలయానికి తరలివచ్చి స్వామి వారి పూజా కార్యక్రమాలతో పాటు, హోమాల్లో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి శివనామ స్మరణతో ఆలయం దద్దరిల్లింది.



# తుఫాన్ మొత్తం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : తుఫాను వల్ల దెబ్బతిన్న బందరు మండలం ఆరిసేపల్లి, చిట్టిపాలెం గ్రామాల్లోని పడిపోయిన వరి పొలాలను శనివారం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగ్ జాం తుఫాన్ మొత్తం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందన్నారు. ప్రధానంగా రైతాంగానికి చెప్పలేనంత నష్టం వాటిల్లిందని, కోతకు వచ్చిన వరిపైరు నీళ్లపాలై అన్నదాతకు గుండెకోత మిగిల్చిందన్నారు. తిరిగి కోయడానికి వీల్లేని విధంగా వరిపైరు పనికిరాకుండా పోయిందని ఇప్పటికే కోసి వదిలేసిన వరి మొత్తం నీళ్లల్లో మగ్గిపోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం ఒక్క 10 శాతం వరిపైరు మాత్రమే రైతుల చేతికి అందిందన్నారు. మిగిలిందంతా నీళ్లపాలయిందనే చెప్పాలన్నారు. వరితో పాటు మిర్చి, పత్తి, పొగాకు పంటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. మిర్చి పైరు ఎక్కువగా తెగుళ్లబారిన పడే ప్రమాదముంది. వేరుశనగ పైరు మొత్తం మట్టి ఇసుకతో కప్పబడి నామరూపాల్లేకుండా పోయింది. మామిడి, అరటి, బొప్పాయి వంటి ఉద్యానపంటలు కూడా బాగా దెబ్బతిన్నాయి అన్నారు. రాష్ట్రంలో ఇంత నష్టం జరగడానికి కారణం ముమ్మాటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులే అని అన్నారు. మిగ్ జాం రాష్ట్రాన్ని కబళిస్తోందని తెలిసినా జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం సకాలంలో స్పందించలేదని, ఆర్బీకేలు అధికార యంత్రాంగం రైతుల్ని ఆదుకొని పంట నష్టాన్ని నివారించలేకపోయాయన్నారు. మిగ్ జాం వల్ల సర్వం కోల్పోయిన ప్రతి రైతు కన్నీళ్లు ముఖ్యమంత్రే తుడవాలి. నిబంధనలు పక్కన పెట్టి మరీ మానవతాధృక్పథంతో జగన్ రెడ్డి అన్నదాతలకు అండగా నిలవాలని తుఫాన్ వల్ల దెబ్బతిన్న హెక్టార్ వరిపైరుకు ప్రభుత్వం రూ.30 వేల ఇన్ పుట్ సబ్సిడీ అందించాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ.20 వేలు అందిస్తే అది సరిపోదని జగన్ రెడ్డే అన్నారు. ఆనాడు జరిగిన నష్టం కంటే నేడు ఎక్కువ నష్టం జరిగింది కాబట్టి రూ.30 వేలు ఇవ్వాలంటున్నాం అని అలానే ఆక్వా సాగుకి రూ.50 వేలు ఇవ్వాలి. హెక్టార్ అరటికి రూ.40 వేలు హెక్టార్ చెరకు పైరుకి రూ.30వేలు హెక్టార్ పత్తికి రూ.25వేలు, మిర్చికి రూ.50వేల పరిహారం అందించాలన్నారు. మొక్కజొన్న, జొన్న, ఇతర అపరాలకు హెక్టారుకు రూ.15వేలు, జీడిపంటకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. తుఫాన్ వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు (ఒక్కో కుటుంబానికి) రూ.10 లక్షల పరిహారం అందించాలి. చనిపోయిన గొర్రెలు ఇతర పశువులకు కూడా నష్టపరిహారం అందించాలి. కూలిపోయిన ఇళ్లు ఇతర నిర్మాణాలకు తగినంత ఆర్థికసాయం ప్రజలకు అందించాలన్నారు. జగన్ రెడ్డి తన వైఖరి మార్చుకొని, తక్షణమే రైతులవద్దకు వెళ్లి వారితో మాట్లాడి జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రతి ఒక్కరినీ ఆదుకోవాలన్నారు. చంద్రబాబు తుఫాను వల్ల దెబ్బతిన్న రైతులను పరామర్శిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి ప్రచార ఆర్భాటంతో రైతులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఆరిసేపల్లి, చిట్టిపాలెం లలో నష్టపోయిన వరి పొలాలను పరిశీలించేందుకు ఇప్పటివరకు అధికారులు ఎవరూ వెళ్ళలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల, కొల్లేరు సత్యనారాయణ, మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు నాయకులు ఆళ్ల మాధవ, జనసేన పార్టీ నాయకులు వేమన రామ కిషోర్, రైతులు మురాల శ్రీనివాసరావు, చండిక పుల్లయ్య, పానుగంటి గణపతి రావు, ముచ్చ ఆంజనేయులు, గండికోట నాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామికి మహాన్యాస పూర్వక ఏకరుద్రాభిషేకం



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : ఎస్ఎన్ గొల్లపాలెంలో వేంచేసియున్న శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస దీక్ష ఉత్సవాలలో బాగంగా శనివారం ఇరవై ఆరవ రోజు ప్రాతఃకాల మందు స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకరుద్ర అబిషేకం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, దీపారాధనలు చేసి తీర్ద ప్రసాదములు స్వీకరించారు.

## తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన పేర్ని కృష్ణమూర్తి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పేర్ని కృష్ణమూర్తి మైచౌంగ్ తుఫాన్ వల్ల పెదపట్నం లో నష్టపోయిన పంటలను చూసి రైతులను పరామర్శించారు. ఇది రైతు ప్రభుత్వం రైతుకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని మీరు ఎవరు అధైర్య పడొద్దన్నారు. రైతుకు నష్టపరిహారం త్వరలోనే ప్రభుత్వం అందజేస్తుందని త్వరలోనే రైతు భరోసా కేంద్రం ద్వారా అధికారులు నష్టపోయిన పంటను పరిశీలించి వారికి నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపడతారని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంకె వెంకటేశ్వరావు, కృష్ణాజిల్లా వైఎస్ఆర్ పార్టీ రైతు విభాగము అధ్యక్షులు శ్రీకాకుళం బాబు, కృష్ణాజిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గడిదేసి బాల యేసు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సలహాదారులు లెల్ల జోజి, పెదపట్నం రైతు సలహా మండలి అధ్యక్షులు గడిదేశి రాజు, గ్రామ రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో అపార్ట్మెంట్లలో నీరు, ఇతర వసతులు కల్పించాలి




గుడివాడ, మేజర్ న్యూస్ : టిడ్కో కాలనీలోని కొన్ని అపార్ట్మెంట్లలో నీటి సదుపాయం లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో లబ్ధిదారులు శనివారం నిరసన తెలిపారు. మంచినీరు ఎప్పుడు వదిలేది కాలనీ వాసులకు తెలియజేయాలని కోరారు. నీటి విడుదలకు సమయపాలన లేకపోవడంతో కూలీ, నాలీ చేసుకునే వారికి నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. శుభ్రంచేసి చెత్తని తొలగించాలని, అలాగే డ్రైనేజీని కూడా శుభ్రం చేయించి దోమలులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమలతో పిల్లలు, వృద్దులు జ్వరాల బారిన పడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఆర్ కొండ, దాసరి నాంచారమ్మ, శంషాద్ బేగం, విజయలక్ష్మి, ఉషా, నాగమణి సింహాచలం, అభిముని తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వాముల సద్ది కార్యక్రమంలో పాల్గొన్న తంగిరాల సౌమ్య



నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్: పట్టణం లోని శ్రీ రామలింగేశ్వర నగర్ శ్రీ సాయి అయ్యప్ప దేవాలయంలో శనివారం స్థానిక తెదేపా నేతలు, అయ్యప్ప మాలాధారణ స్వాములతో కలసి కొత్త మోహన సాయి స్వామి సద్ది (అన్నదాన) కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని స్వాములకు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఈ జాబితాలో 5 శాతానికే మహిళా సీఈఓలు

విజయవాడ, మేజర్ న్యూస్ : నిధులను అందచేసే ప్రముఖ సంస్థ ఎడెల్‌గివ్ ఫౌండేషన్, ఫైనాన్స్, ఎకనామిక్స్‌లో మహిళలకు నాయకత్వం వహించే మార్గాలపై ఒక అధ్యయనాన్ని విడుదల చేసింది. భారతదేశంలో మహిళా నాయకత్వ బాధ్యతల్లో నెమ్మదిగా కలుగుతున్న పురోగతిని నివేదిక తెలియచేసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన రెండువేల కంపెనీల్లో కేవలం 100 కంపెనీలు మాత్రమే మహిళా సీఈఓలను కలిగి ఉన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రఖ్యాత జర్నలిస్టు ఫాయే డిసౌజా, షమిక రవి, ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి, భారత ప్రభుత్వం, మధ్య అనధికార సంభాషణ ఉంది. విస్తృతమైన ద్వితీయ పరిశోధనతో పాటు, ఈ సమగ్ర అధ్యయనం పరిశ్రమలలోని సీనియర్ ఫైనాన్స్ పాత్రల్లో 55 మంది మహిళా నిపుణులతో విస్తృతమైన ఇంటర్వ్యూలను చేర్చింది. తమ వృత్తిపరమైన వృద్ధిని పెంపొందించడానికి విస్తృత మద్దతు, వ్యవస్థల అవసరాన్ని ప్రతిబింబిస్తూ, కార్యాలయంలోని సవాళ్లతో ప్రత్యక్ష అనుభవం ఉన్న మహిళా నాయకుల నుండి విలువైన, అత్యంత విలువైన స్థాయిల అభిప్రాయాల సమాచారాన్ని ఈ అధ్యయనం అందిస్తుంది.

## వైభవంగా దివిసీమ దివిటి పుస్తకావిష్కరణ



అవనిగడ్డ మేజర్ న్యూస్ : దివిసీమ దివిటి పుస్తకావిష్కరణను పలువురు నేతలు పాల్గొని వైభవంగా ఆవిష్కరించారు. క్రామేడ్ సనకా బుచ్చికోటయ్య జీవిత చరిత్ర తెలిపే దివిసీమ దివిటి పుస్తకావిష్కరణకు ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ కాశీం, అరసవిల్లి కృష్ణలు పాల్గొని పుస్తకం ఆవిష్కరించి మాట్లాడారు. బుచ్చికోటయ్య దివిసీమ గడ్డపై ఎన్నో పోరాటాలు చేసి తన గళాన్ని ఢిల్లిలో సైతం వినిపించి ఢిల్లీ కోటలు బద్దలు కొట్టేలా తన వాణి వినిపించారని, అటువంటి నేత గురించి నేటి యువత తెలుసుకుని ముందుకు సాగాలనే సంకల్పంతో ఈ దివిసీమ దివిటి పుస్తకావిష్కరణ జరిగిందన్నారు. సనకా చూటే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మారుబోయిన పులేంద్రరరావు, పోస్ట్ మాస్టర్ రామలింగేశ్వరరావు, పర్చూరి రాఘవేంద్రరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మరణానంతరం అవకాశం వచ్చిన ప్రధాని పదవి తీసుకోలేదని అలాగే 97వ సంవత్సరంలో పార్టీ సంక్షోభ సమయంలో అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి 2004-2009 రెండు సార్లు అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత సోనియా గాంధీదే అని అన్నారు. అవకాశం ఉన్న మైనార్టీ అయినటువంటి మన్మోహన్ సింగ్‌ని ప్రధానిగా అవకాశం కల్పించారన్నారు. మొన్న జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అన్నీ తానై ప్రచారం చేసిన సోనియా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా తొలి సంతకంలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మతీన్, కోకా ఫణి భూషణ్, నల్లబోలు కుమారి, రజియా సుల్తానా, అమ్మాజీ చంద్రశేఖర్, అఖ్తర్, చిలుకోటి ప్రసాద్, పేరిశెట్టి నాగరాజు, చౌదరి సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం, జీఓ 512ని వెంటనే రద్దు చెయ్యాలి




**గుడివాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనతో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం, దీని అమలుకు ఇచ్చిన జీఓ 512లను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం డివిజన్ అధ్యక్షులు ఆర్పీపీ రెడ్డి డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో జరిగే నష్టాలపై సుందరయ్య భవన్లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలను రెవెన్యూ శాఖ పరిధిలోని ట్రిబ్యునళ్ల ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాల్సి ఉంటుందన్నారు. భూ సమస్యలపై కోర్టుల ప్రమేయం ఉండకపోవడంతో పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ముగ్గురు సభ్యులతో వేసే కమిటీల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాల్సి ఉండటంతో రాజకీయ వత్తిళ్లతో చిన్నా, సన్నకారు, పేద రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ జీవోని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్, నాయకులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చుల కింద నగదును అందజేత



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** 28వ డివిజన్లో నివసిస్తున్న జగనన్న పెన్షన్ లబ్ధిదారులు మొహమ్మద్ రహంతుల్లా 19-11-2023న మరణించారు. వీరు గతంలో రాజుపేట కొత్త మసీదులో మౌజన్‌గా పనిచేశారు. వీరికి తోటి పెన్షన్ దారులు అందరూ కలిసి తమకు వచ్చిన పెన్షన్ డబ్బుల నుండి ఒకొక్కరు వంద రూపాయలు చొప్పున వసూలు చేసి 36800 రూపాయలు కూడగట్టి వార్డు ఇంచార్జ్ షేక్ మొహమ్మద్ సాహెబ్, తోటి పెన్షన్ దారుల సమక్షంలో వారి సతీమణి అష్రఫున్నిస కి మట్టి ఖర్చుల కింద నగదును అందించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు, గ్రుహ సారథులు ఆరీఫ్, దుర్గా దేవి, వాలెంటీర్ జరీనా మొదలగువారు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని సహచర సభ్యులు వీడ్కోలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో తెలంగాణా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి నందున, తన లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేసేందుకు వచ్చిన రేవంత్ రెడ్డి ని పార్లమెంట్ భవనంలో సహచర సభ్యులు వీడ్కోలు పలికేందుకు వచ్చిన సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన తోటి ఎంపిలతో కలిసి కాంగ్రెస్ ఎంపి, తెలంగాణా కాంగ్రెస్ మాజీ ఇన్ ఛార్జిమాణిక్యం థాకూర్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తదితర పార్లమెంట్ సభ్యులు మర్యాద పూర్వకంగా అభినందనలు తెలియచేశారు.

## ఘనంగా హీన, సోహైల్‌ల పుట్టినరోజు వేడుకలు





**నందిగామ, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లా కవల పిల్లలు (హీన సోహైల్ )పుట్టినరోజు సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి నందిగామలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన దుబాయ్ కరిముల్లాకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాకుబ్ అలీ (కట్టప్ప ), తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏం కావాలో.. అది చేయడమే..




(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, తరువాత కూడా తుఫాను బాధితులు, నష్టపోయిన రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, వారిని ఆదుకోవడంలో విఫలమైన జగన్ మోహన్ రెడ్డికి ప్రభుత్వంలో కొనసాగే అర్హత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్న ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పించిన బాటలో ప్రజాప్రతినిధులుగా ముందుకు వెళ్తున్నాంమని,నిరంతరం ఈ ప్రాంతం కోసం, ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు.విజయవాడ పార్లమెంటు పరిధిలో మంచినీటి ఎద్దడి ఉండడంతో ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంక్ ను ఇచ్చే బాధ్యతను తీసుకున్నాని, చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో ఇరికించి, అరెస్టు చేయడం వల్ల కొన్నాళ్లపాటు ట్యాంకర్ లు విడుదల చేయడం ఆపామని, ఇప్పటికే 120 గ్రామాల వరకు వాటర్ ట్యాంకర్లు అందించామని,ఫిబ్రవరికి నీటి ఎద్దడి మొదలవుతుంది కాబట్టి, మిగిలిన 160 గ్రామాలకు కూడా జనవరిలోగా టాంకర్లు అందిస్తాంమని తెలిపారు.అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో వాటర్ ట్యాంకర్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులకు 13 కోట్లుకేటాయించి, ఈ కార్యక్రమాలు చేపడుతున్నాం మని,ఇటువంటి మంచి కార్యక్రమాలు చేసే అవకాశం విజయవాడ ప్రజలు, నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ నాకు ఇచ్చారని అన్నారు.మైలవరంనియోజకవర్గంలోని మద్దులపర్వ, అన్నెరావుపేట, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ, రంగాపురం, మైలవరం, పొందుగుల, పుల్లూరు, కె.తాడేపల్లి, జక్కంపూడి, గొల్లపూడి, రాయనపాడు గ్రామాల ప్రజల త్రాగునీటి అవసరార్థం వాటర్ ట్యాంకర్లు అందజేత, మిచౌంగ్ తుఫాను మన రాష్ట్ర రైతాంగ జీవితాలను అతలాకుతలం చేసిందని,వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, మామిడి సహా అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.లక్షలాది ఎకరాల్లో పంట నాశనమయింది. విజయవాడ పార్లమెంట్ పరిధిలో మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో వేల ఎకరాలలో పంట దెబ్బతిందని,వరి రైతు ఎకరానికి రూ.40,000/- వరకు నష్టపోయాడని, రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమయ్యిందని, తుఫాను దృష్ట్యా అప్రమత్తం చేయడం ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో వైసీపీప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని హుద్ హుద్, తిత్లి తుఫానుల సమయంలో జనజీవనం సాధారణ స్థితికి వచ్చేవరకు చంద్రబాబు నాయుడు ప్రజల మధ్య ఉండి,రాత్రి బస్సులో బస చేసి వారికి ధైర్యం కల్పించారన్నారు. బాపట్ల వద్ద మిచౌంగ్ తుఫాను తీరం దాటుతోందని తెలిసినా, నిర్లక్ష్యంగా రైతులను, ప్రజలను గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులు ప్రభుత్వంలో ఉండటానికి అనర్హులని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రంలో రైతుల పరిస్థితిని జరిగిన నష్టాన్ని వివరించిన్నట్లు, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, కాబట్టి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకొని రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరితే,ఆయన సానుకూలంగా స్పందించారని, ప్రజలను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమైనందున తక్షణ సాయం కింద ఐదు వేల కోట్లు ఇవ్వాలని,ఎంపీ గల్లా జయదేవ్ పార్లమెంట్ లో డిమాండ్ చేశారని తెలిపారు.అసలే కరువుతో అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ లో ఈ తుఫాను వల్ల భారీగా నష్టపోయిన వారిని ఆదుకోవాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు సైతం కోరారని,రైతులు, పేద ప్రజల పట్ల ఎప్పుడు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు సానుకూలంగా ఉండి వారి తరుపున పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. బాధితులను, రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైనా తెలుగుదేశం పార్టీ తరపున ఢిల్లీ నుంచి గల్లి వరకు పోరాటం చేసి వారిని ఆదుకుంటాంమని,ఈ ప్రభుత్వం సహాయం చేయకపోయినా, నాలుగు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆదుకుంటామనిచంద్రబాబు హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా),ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, డిప్యూటీ మేయర్ గోగుల రమణ, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు రాయల లీలా ప్రసాద్, రంగాపురం అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దొండపాటి రాము, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొధుగోళ్ళ ప్రేమరాజ్, టిఎన్టియుసి టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు రెంటపల్లి శ్యామ్, మైలవరం మండల ప్రధాన కార్యదర్శి చల్లా సుబ్బారావు, రాజగోపాల్, మొద్దులపర్వ రాఘవులు, అన్నెరావుపేట రమేష్, రెడ్డిగూడెం మండలం తెలుగు యువత మాజీ అధ్యక్షులు పాలంకి సురేష్ రెడ్డి, తొర్లికొండ వెంకటరమణ, బండారు కొండా, పూల వెంకటేశ్వరావు, నాగుల రవి, ఐ టి డి పి జిల్లా అధ్యక్షుడు అద్దేపల్లి శివ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 నుండి ఆడుదాం ఆంధ్ర

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేశారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను సజావుగా నిర్వహించేందుకు నిర్వాహక కమిటీ, సాంకేతిక కమిటీలను జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఏర్పాటు చేశారు. ఆ ప్రకారం జిల్లా స్థాయి నిర్వాహక కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ అధికారి పి జాషువా, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో సహా మొత్తం 27 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు. అలాగే సాంకేతిక కమిటీలో ఉమ్మడి కృష్ణ జిల్లా క్రీడల ప్రాధికార సంస్థ సీఈఓ యూ. శ్రీనివాసరావు, కోచ్ లతో సహా 10 మంది సభ్యులు ఉంటారు. వీరంతా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడల నిర్వహణకు అవసరమైన సాంకేతికతను అందించడంతోపాటు క్రీడా సామాగ్రి ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో కూడా నిర్వాహక, సాంకేతిక కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వాహక కమిటీలో ప్రధానంగా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులు, డిఎల్డివోలు, డిటి డబ్ల్యూఓ, వయోజన విద్య ఉపసంచాలకులు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. మండల స్థాయి నిర్వాహక కమిటీలో సంబంధిత తహసిల్దారు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవో, ఎంఈఓ, ఎస్సైలు ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు. సాంకేతిక కమిటీలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులను సభ్యులుగా నియమించారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటు నిర్వహణ కోసం నాలుగు స్థాయిల్లోనూ మాస్టర్ డేటా షీట్లు సిద్ధం చేయాలన్నారు. ప్ర తి గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో 10 మంది క్రీడా వాలంటీర్లను గుర్తించాలని ఇందులో ఇద్దరు వాలంటీర్లను డిజిటల్ స్కోరింగ్ మ్యాచ్ల తయారీ కోసం సరైన శిక్షణ ఇచ్చి సిద్ధం చేయాలని ఆ ఉత్తర్వుల్లో కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు వారి పరిధిలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సిబ్బందిని ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును షెడ్యూల్ ప్రకారం నిర్వహణ కోసం కేటాయించిన విధుల గురించి తెలియజేసి విడుదల చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈనెల 15వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు ప్రభుత్వ సెలవులు, పండుగలు మినహాయించి 51 రోజులపాటు గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సజావుగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం జిల్లాకు అందిన క్రీడా సామాగ్రిని, ట్రోఫీల ను, పతకాలను, ధ్రువీకరణ పత్రాలతో పాటు అర్హత గల నగదు బహుమతులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఎంపీడీవోలకు పంపిణీ చేశామని, వాటిని వారు గ్రామ వార్డు సచివాలయాల నుండి నియోజకవర్గం స్థాయి వరకు అందరికీ సజా వుగా పంపిణీ చేయాలని ఆ ఉత్వరుల్లో కలెక్టర్ సూచించారు.



# ఏపీ రైతులను మరింత ఆదుకోండి

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఏపీ రైతులను మరింత ఆదుకోవాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కోరారు. ఏపీలో మిచాంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టం తీవ్రంగా జరిగిందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం మరింత సాయాన్ని ప్రత్యేకంగా విడుదల చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ హోం శాఖ మంత్రి తానేటి వనిత, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, జెడ్పి చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, కేంద్ర, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా కేంద్రప్రభుత్వ పథకాల ప్రదర్శనను తిలకించారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఘనంగా స్వాగతించారు. మోదీ నాయకత్వంలో వికసిస్తున్న భారత్ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ దేశం అన్ని రంగాల్లో వికసిస్తోందన్నారు. ప్రపంచంలో మనదేశాన్ని ఆర్థికరంగంలో 9 నుంచి 4వ



స్థానంలో నిలబెట్టిన ఘనత మన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు దక్కుతుందన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా దేశంలో ఎంటువంటి సంక్షోభం లేకుండా సమర్థవంతంగా పాలన అందించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్న నిర్మలా సీతారామన్ మన మైలవరం నియోజకవర్గానికి విచ్చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచంలో మన దేశప్రతిష్ట మరింత ఇనుమడింప చేసే విధంగా ప్రధాని నరేంద్రమోదీ సమర్థులైన వారు నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జై.శకంర్ లాంటి ఎందరో మేధావులను కేంద్రప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లో తీసుకున్నారన్నారు. ముఖ్యంగా రక్షణ, దేశ భద్రత విషయంలో మోడీ సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. సంయుక్తంగా సంక్షేమ పథకాలు. పేదరిక నిర్మూలనకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను సంయుక్తంగా అమలు చేస్తున్నాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి ఏపీ సర్కారు ఎంతో కృషి చేస్తోందన్నారు. రైతులకు మరింత చేయూత అందించడానికి కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలన్నారు. నిర్మలా సీతారామన్ తమకు సుపరిచితులే.కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ క్రియా శీల రాజకీయాలలోనికి రాక మునుపే తమకు, తమ కుటుంబానికి సుపరిచితులని, జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. హైదరాబాదులో 1990 దశకంలో తన బిడ్డ చదువుకున్న ప్రణవ స్కూల్లో నిర్మలా సీతారామన్ మేడమ్ ను తరచుగా కలసి, ఆమె నుంచి స్ఫూర్తి పొందినట్లు పేర్కొన్నారు. శక్తివంతమైన మహిళ నిర్మలా సీతారామన్ నాయకత్వంలో మనదేశం ఆర్థికంగా మరింత దృఢంగా మారుతుందని ఆకాంక్షించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ అసమర్థతను టీడీపీకి అంటగడతారా?



**విజయవాడ, మేజర్ న్యూస్ :**జగన్ రెడ్డి పత్రిక సాక్షివన్నీ అబద్ధపు, తప్పుడు రాతలే అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అసమర్థతను టీడీపీకిఅంటగడతారా అని ప్రశ్నించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడానికి టీడీపీ ప్రభుత్వమే కారణమనడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టుల నిర్వహణను జగన్ రెడ్డి గాలికొదిలేశారని విమర్శించారు. జగన్ రెడ్డి సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృథాగా పోతందోన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎంసీ – క్యూసెక్కుకి తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## రేవంత్‌ను చూసైనా జగన్ సిగ్గుపడాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చూసైనా ఏపీ సీఎం జగన్ సిగ్గుపడాలన్నారు. రేవంత్ సీఎం కాగానే ప్రగతి భవన్ ముందు బారికే డ్లు తొలగించి ప్రజాదర్బార్ ఏర్పాటు చేశార న్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే రూ.9 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదిక కూల్చేశారని మండిపడ్డారు. జగన్ నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రంలో విధ్వంసక పాలన చేస్తున్నారన్నారు. జగన్ పర్యటనలన్నీ పోలీసుల మోహరింపుల మధ్య, పరదాలు, ముళ్లకంచెల మాటున సాగుతున్నాయన్నారు. గత నాలుగున్నర ఏళ్లలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలు కలిసేందుకు జగన్ అనుమతించలేదని విమర్శించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఇప్పటికీ కూడా గత ముఖ్యమంత్రి జయలలిత పేరుతోనే పలు కార్యక్రమాలు కొనసాగించడం గమనార్హమన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరిలో మార్పు తెచ్చుకుని, ప్రజారంజకంగా పాలన చేయాలని రామకృష్ణ హితవుపలికారు.



# ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్టం అంచనాలు తయారు చేయండి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నియోజక వర్గంలో పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టం అంచనాలు తయారు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. తణుకు మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో అధికారులతో తుఫాన్ నష్టం వివరాల పై సమీక్షా సమావేశాన్ని మంత్రి కారుమూరి నిర్వహించారు. గ్రామాలలో పంట కోత ప్రయోగాలు పూర్తయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వస్తుందని మంత్రి తెలిపారు. ఏ ఏ గ్రామాలలో ఇంకా వరికోతలు పూర్తి కాని పంట ఉంటే వారికీ భీమా వర్తిచేలా చూడాలని అధికారులకు చెప్పారు. ఇన్పుట్ సబ్సిడీ హెక్టారుకు 17 వేలు, ఇన్సూరెన్స్ కూడా రాజీ లేకుండా చేయిస్తామని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో నారుమల్లు దెబ్బతిన్నాయని 80% రాయితీతో విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పారు. సగం పంట కోత ప్రయోగాలు పూర్తి ఐతే మిగిలిన ప్రయోగాల ద్వారా రైతుకు మేలుచేయాలని కోరారు. అధికారులు మాత్రం రైతుల పట్ల ఉదారంగా వ్యవహారించాలని మంత్రి తెలిపారు . ధాన్యం రవాణా విషయంలో రైతుకు దగ్గరలోని మిల్లర్లకు తరలించేలా చూడాలని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ అధికారులను హెచ్చరించారు. తేమ శాతం విషయంలో మిల్లర్లకు రైతులకు మధ్య తేడా వస్తే థర్డ్ పార్టీ ద్వారా తేమశాతం అంచనా వేయించి రైతులకు న్యాయం చెయాలన్నారు. యనమదుర్రు డ్రైన్ లో పేరుకు పోయిన కిక్కస కాడను యుద్ధ ప్రాతిపదికపై తొలగించాలని డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. ఆరుదల కోడు వద్ద గల షెట్టర్లను మరమ్మతు చేయించటంగాని, మార్చటముగాని చేయాలనీ ఆదేశించారు. రాచకోడు షెటర్స్ ను వెంటనే బిగించాలని అధికారులను చెప్పారు. మంచిలి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ నిమిత్తం వెంటనే ట్రాస్ఫార్మర్లు ఏర్పాటు చేయాలనీ ట్రాన్స్కో అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య , డిసిఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు , అత్తిలి మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , జిల్లా వ్యవసాఅ-యాధికారి జెడ్ . వెంకటేశ్వరరావు , పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శివ రామ ప్రసాద్ , తణుకు మున్సిపల్ కమీషనర్ డివి . రమణ , ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దక్షిణా మూర్తి తాసిల్దార్లు , ఎంపిడిఓలు , ట్రాన్స్కో , నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల అభివృద్ధికి అన్ని విధాల కృషి





## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన చైర్మన్ అనంత రామకృష్ణ ప్రసాద్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన చైర్మన్ గా వి అనంత రామకృష్ణ ప్రసాద్ (అమ్మ ప్రసాద్) ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ గొల్లపూడి లో ఉన్న ఎండోమెంట్ భవనంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ గా వి. అనంత రామకృష్ణ ప్రసాద్( అమ్మ ప్రసాద్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, పేరి కామేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగదేసి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ బోర్డు మెంబర్, పెద్దిపోగు కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సీఈఓ జి .నాగసాయి, బ్రాహ్మణ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఏ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ వి. అనంత రామకృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ సంస్థకే చైర్మన్ గా నన్ను నియమించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని కులాల వారికి అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయగలిగిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంస్థ అభివృద్ధికి అధిక డిపాజిట్లు కస్టమర్ నుండి స్వీకరిస్తూ , బ్రాహ్మణ కులాల్లో వెనుకబడే వారికి వారి విద్య, వైద్య గృహ రుణాలను మంజూరు చేస్తూ వాళ్ళ అభివృద్ధికి కూడా అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్యలకు వాళ్లు విద్య పరిపూర్ణంగా పూర్తి చేసేందుకు విద్యార్థులు మా సొసైటీ ద్వారా విద్యా రుణాలు మంజూరు చేసే విధంగా భారతి విద్యా రుణం అనే పథకాన్ని ప్రవేశపెట్టి మా బ్రాహ్మణ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరపున భారతి విద్యా రుణాన్ని అర్హులైన విద్యార్థులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. భారతి విద్యా రుణం అనే పథకం సంబంధించిన ఫైల్ పై చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొదటి సంతకం చేశానని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులను గుర్తించి బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లో సభ్యులుగా చేర్పించి 75 వేల మంది సభ్యులు గల ఈ సంస్థని కనీసం రెండు లక్షల సభ్యులు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే విధంగా అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. తాను చైర్మన్ గా ప్రమాణస్వీకారం మహోత్సవమునకు వచ్చి నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబు సలహాలు తీసుకుని రైతులకు వెంటనే న్యాయం చెయ్యాలి





### గుడ్లవల్లేరులో ముంపు పొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించిన వెనిగండ్ల

**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఎన్నో విపత్కర పరిస్థితులను చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కొని రైతులకు సత్వర న్యాయం చేశారని, ఆయన సలహాలు తీసుకుంటే ప్రభుత్వానికి మంచిదని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము సీఎం జగన్ కు సూచించారు. గుడ్లవల్లేరు మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను శనివారం రాము పరిశీలించారు. తడిసిన వరి పనలను ఒడ్డుకు జారవేస్తున్న రైతులను పరామర్శించారు. తుఫాను విపత్తుతో రైతులు తీవ్రంగా నష్టపోయి, విలపిస్తున్నారన్నారు. యుద్ధప్రాతిపదికన ఆదుకోవాల్సిన ప్రభుత్వం 4, 5 రోజులవుతున్నా మీనమేషాలు లెక్కించడం విడ్డూరమన్నారు. గుడ్లవల్లేరు, కౌతవరం, వేమవరం, వడ్లమన్నాడు, రెడ్డిపాలెం, గాదెపూడి గ్రామాల్లో ఆయన బైక్ పై పర్యటించి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడారు. తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మునిగిపోయిన అపరాల పంటల వివరాలు సేకరించి బాధిత రైతులకు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ వెంటనే విడుదల చేసి లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు టిడిపి గ్రామ అధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, గాదెపూడి టిడిపి అధ్యక్షులు రావి సారథి, బంద మురళి నాంచారయ్య, కాగిత విజయ సారథి, పందే కోటి నాగులు, తోట హనుమ, లింగం జార్జ్, నాగేశ్వరరావు, పామర్తి గోపాలకృష్ణ, రైతు మండా శివ, మన్నెం అమల కోటేశ్వరరావు, మన్నెం లక్ష్మీప్రసాద్, మన్నెం సూరయ్య, మన్నెం రాంబాబు, వంకా రాము, బోల్ల అంకాలరావు, మన్నెం నరసింహారావు, పామర్తి ఏడుకొండలు, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన నిర్మాణానికి అడ్వకేట్ ఆమర్తల వితరణ



**గన్నవరం, డిసెంబర్ 9, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం నూతన నిర్మాణానికి గన్నవరం బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమర్తల సోమేశ్వర రావు శనివారం నాడు 10,000 విరాళం అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ గన్నవరం ప్రాంతంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య,రవాణా భోజన సౌకర్యాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎంతో మానవత్వం తో ఎంతోమందికి సహాయం చేసిన సోమేశ్వర రావు ఎంతో విశాలమైన హృదయంతో స్పందన నూతన నిర్మాణానికి సహాయం చెయ్యడం జరిగిందని ఈ సందర్భంగా వెంకట్ ధన్యవాదాలు తెలిపారు స్వయంకృషితో ఉన్నతమైన శిఖరాలకు చేరుకున్న ఆమర్తల మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యాలని వెంకట్ ఆకాంక్షించారు. మా సంస్థకు సహాయం చేసిన దాతలకు,కార్పొరేట్ సంస్థలకు, 80 జి సి.యస్.ఆర్ ప్రకారం పన్ను మినహాయింపు కలదని వెంకట్ తెలిపారు. గన్నవరం బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్ అమర్తల సోమేశ్వరరావు మాట్లాడుతూ నా జూనియర్, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ చదువుకున్న రోజుల్లో కూడా నిరంతరం ఈ సమాజానికి ఏదో చెయ్యాలని తపన ఉండేదని ఆయన అన్నారు. వెంకట్ చేస్తున్న సేవలు అద్భుతమని, ఇలాంటి సంస్థలకు తోడ్పాటు అందించినట్లు అయితే మెరుగైన సమాజం నిర్మించడానికి అవకాశం ఉందని ఆయన అన్నారు. దివ్యాంగులకు,పేదలకు, వృద్ధులకు, విద్యార్థులు, వితంతువులకు నిరంతరం సేవలు చేస్తున్న వెంకట్ ను అమర్తల అభినందించారు.కరోనా క్లిష్టమైన సమయంలో ఈ సమాజానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చేసిన సేవలకు మాటలు చాలవని, నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని సోమేశ్వర రావు తెలిపారు.

# సెంట్రల్ జోన్ బాడ్మింటన్ టోర్నమెంట్‌లో అమ్రిత సాయి విద్యార్థుల ప్రతిభ



**కంచికచర్ల డిసెంబర్ 9 మేజర్ న్యూస్ :** పరిటాల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ బాడ్మింటన్ పోటీలలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ తెలియ చేసారు. ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి కళాశాల వేదిక గా, జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ బాడ్మింటన్ పోటీలలో మొత్తం 5 జిల్లాల నుండి 35 టీమ్స్ పోటీ పడ్డాయి అమ్రిత సాయి బాడ్మింటన్ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయి లో సత్తా చాటటం గర్వ కారణం అని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. ఈ పోటీలలో తృతీయ స్థానం కైవసం చేసుకున్న అమ్రిత సాయి కళాశాల బాడ్మింటన్ టీం మెంబెర్స్ కు, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రశంస పత్రాల తో పాటు కప్ అందజేశారు. ప్రిన్సిపాల్ డా. యమ్.శశిధర్ మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థులకు అకాడమిక్స్ తో పాటు క్రీడల లో కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, దీని ఫలితంగా అద్భుత విజయాలు సాధించటం తో పాటు యూనివర్సిటీ స్థాయి లో రాణిస్తున్నామని తెలిపారు. విజయం సాధించిన బాడ్మింటన్ టీం విద్యార్థులను సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డా. యమ్.శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ డా. పి. చిరంజీవి, ఫిజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాస రావు, పి. శివ రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.



# ఆరోగ్యం కోసం ఆడుదాం ఆంధ్రా..

### ఆడుదాం ఆంధ్రా బ్రోచర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** క్రీడా నైపుణ్యం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం పెంపొందించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారం చట్టారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శనివారం ఆడుదాం ఆంధ్రా మస్కట్, బ్రోచర్ను ఎమ్మెల్యే సింహాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకూ ఈ పోటీల్లో 15 సంవత్సరాలు వయస్సు దాటిన వారందరూ పాల్గొని వచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహిక క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి ఝాన్సీలక్ష్మి, నియోజకవర్గ టెక్నికల్ ఇన్చార్జి రమణ. నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కోసూరు పూర్ణచంద్రరావు, కార్యదర్శి గరికపాటి మారుతి. వ్యాయామ ఉపాధ్యాయులు ఏ భానుప్రకాష్ తో పాటు పలువురు పీఈటీలు పాల్గొన్నారు.

# దివిసీమలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందె శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. శనివారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సతీమణి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో, వంతెన సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భారీ కేక్‌ను కట్ చేసి ముందుగా చిన్నారులకు తినిపించి మిఠాయిలు పంచి భారీగా బాణా సంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా అందె మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడే యాత్ర అనంతరం కాంగ్రెస్ పార్టీకి అన్నీ రాష్ట్రాల్లో మంచి స్పందన వచ్చిందని, అదే స్పందనతో కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలను కైవసం చేసుకోవడం జరిగిందని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రరాష్ట్రంలో పాగా వేసే అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు అందరూ ఏకతాటిపైకి వచ్చి రాష్ట్ర అధికార పగ్గాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, మోపిదేవి, కోడూరు మండలాల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, కోసూరు రామాంజనేయులు, ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ గౌస్, అందె లెనిన్, కుటుంబరావులతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999